# ఆర్.ఎస్.ఎస్. వాలంటీర్లు పెట్టిన కాషాయ జెండా తొలగింపుపై పంచాయతీ కార్యదర్శిపై గ్రామస్తుల ఆగ్రహం..దిష్టిబొమ్మ దహనం.

**సామాన్యుడి అస్త్రం కోనరావుపేట:** పంచాయతీ సెక్రటరీని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్..కాషాయ జెండా తొలగింపుపై నాగారంలో రాస్తారోకో. కోనరావుపేట మండలం నాగారం గ్రామంలో దీపావళి పర్వదినాన చోటుచేసుకున్న ఒక సంఘటన తీవ్ర చర్చనీయాంశంగా మారి ఉద్రిక్తతకు దారితీసింది. గ్రామంలోని గుట్టపై ఆర్.ఎస్.ఎస్. వాలంటీర్లు ఏర్పాటు చేసిన కాషాయ జెండాను పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ అప్సాన ఆదేశాల మేరకు, అనుమతి లేకుండా తొలగించారంటూ గ్రామస్థులు, స్థానిక యువకులు, హిందూ సంఘ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.?పంచాయతీ కార్యదర్శి ఏకపక్ష వైఖరికి నిరసనగా, హిందూ సంఘాల నేతలు, గ్రామస్థులు రోడ్డుపైకి వచ్చి ఆందోళన చేపట్టారు. రోడ్డుపై నిరసన వ్యక్తం చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ సెక్రటరీ దిష్టిబొమ్మను దగ్ధం చేసి తమ ఆగ్రహాన్ని ప్రదర్శించారు. స్థానికుల కథనం ప్రకారం.. హిందుత్వ భావోద్వేగాలకు, సాంస్కృతిక సంప్రదాయాలకు ప్రతీకగా భావించే



కాషాయ జెండాను పవిత్రమైన దీపావళి పండుగ రోజున తొలగించడం జాతీయ సాంస్కృతిక సంప్రదాయాలను అవమానించడమేనని పలువురు యువకులు, సంఘపరులు తీవ్రంగా ఖండించారు. జెండాను తొలగించడం భావోద్వేగాలను రెచ్చగొట్టడమేనని ఆర్ఎస్ఎస్ వాలంటీర్లు, హిందూ సంఘం నేతలు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, దీని వెనుక ఉన్న కుట్రదారులు ఎవరో వెంటనే బహిర్గతం చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.?ఏకపక్షంగా వ్యవహరించి, గ్రామస్తుల మనోభావాలను దెబ్బతీసిన పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ అప్సానను వెంటనే సస్పెండ్ చేయాలని గ్రామస్తులు, హిందూ సంఘ నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ చర్య గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఉందని వారు ఆరోపించారు.

# ఈనెల 24న యాదవుల రాజకీయ శిక్షణ శిబిరాన్ని విజయవంతం చేయాలి

జిల్లా అధ్యక్షులు మేకల మల్లేష్ యాదవ్

**సామాన్యుడి అస్త్రం ధర్మారం :** అఖిల భారత యాదవ మహాసభ ధర్మారం మండల ఉపాధ్యక్షులు జిల్లా కనుకన్న అధ్యక్షతన ప్రెస్ మీట్ నిర్వహించడ మైనది ఇట్టి ప్రెస్ మీట్ లలో ముఖ్యఅతిథిగా యాదవ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మేకల మల్లేష్ యాదవ్, యాదవ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్,వర్కింగ్ ప్రెసిడెంట్ సంధినేని రాజేందర్ యాదవ్ గార్లు మాట్లాడుతూ, తేదీ 24/10/2025/ శుక్రవారం రోజున ఉదయం 10 గంటనుండి సాయంత్రం నాలుగు గంటల వరకు స్థలం అరబిందా ఫామ్ హౌస్ ఖాదర్ గూడెం మానకొండూర్ మండలం కరీంనగర్ జిల్లా పరిధిలో రాజకీయ పలు అంశాలపై శిక్షణ శిబిరం కలదు ఇట్టి రాజకీయ శిక్షణ తరగతులను యాదవ సంఘాల ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ సౌగాని కొమురయ్య గారు ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా స్థానిక సంస్థల జరిగే ఎన్నికలకు సర్పంచి కానీ ఎంపిటిసి గాని వాట్సప్ లు గాని జెడ్పిసి గాని ఉండవలసిన వారందరికీ ఒక్కరోజు



రాజకీయ నిపుణులతో ఒక్కరోజు శిక్షణ తరగతులు నిర్వహించబడుతుంది అని తెలియజేశారు ఇట్టి అవకాశాన్ని ధర్మారం మండలంలో ఉన్న యాదవ రాజకీయపరంగా ఆలోచన ఉన్న అందరూ యాదవ సభ్యులు వినియోగించుకోగలరని తెలియజేశారు ఈ కార్యక్రమంలో, యాదవ సంఘం సీనియర్ నాయకులు కాంట్రాక్టర్ ఆవుల ఐలయ్య యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల నాగరాజు, కమాన్పూర్ వైస్ ఎంపీపీ మాజీ ఉప్పరి శ్రీనివాస్, బత్తిని లక్ష్మణ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈదుల శ్రీనివాస్,మాజీ సర్పంచ్ సంపత్,ఆవుల మల్లయ్య,జంగ మహేందర్, దారవేణి చిన్న ఓదాలు, తుమ్మల తిరుపతి,పొలం స్వామి,మెండ మహేందర్,కోల తిరుపతి,పొలం ప్రసాద్,కొమ్మ లచ్చయ్య,పుట్ట మల్లేష్,కొల శ్రీను

# జోహార్ పోలీస్ అమరవీరులకు జనగామ మాదిగ కుల సంఘం

**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామ పట్టణ మాదిగ కుల సంఘం ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా జనగామ పట్టణ మాదిగ కుల సంఘం అధ్యక్షులు ఉడుగుల కిష్టయ్య గారి ఆధ్వర్యంలో జనగామ జిల్లా చౌరస్తాలో గల పోలీస్ అమరవీరుల స్థూపం కు పూలమాల వేసి నివాళులు అర్పించారు మొదటగా అమరులైన పోలీసులకు రెండు నిమిషాలు మౌనం పాటించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కొరకు వీధి నిర్వహణలో తమ ప్రాణాలను అర్పించిన పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ బాధాతప్త హృదయాలతో నివాళులర్పించారు.. ఈ కార్యక్రమంలో మాదిగ కుల సంఘం ప్రధాన కార్యదర్శి గాదెపాక రామచందర్, సంఘం ఉపాధ్యక్షులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోట్ల నర్సింగరావు, కుల సంఘం సలహాదారులు మల్లిగారి రాజు, బోట్ల మల్లయ్య,



ఉడుగుల ఎల్లేష్,కార్యనిర్వహణ కార్యదర్శి తిప్పారపు విజయ్ కుమార్,సహాయ కార్యదర్శి మిద్దెపాక స్టాలిన్, ఉడుగుల నరసింహ, తోకల శ్రీనివాస్, జాలిగం పరశు రాములు, గడిపే రాజ్ కుమార్, బొంకూరీ రాకేష్, మేకల యేసు పాదం,దామర జేమ్స్, తదితర మాదిగ కుల సంఘం నాయకులు పాల్గొన్నారు

# జనగామ పట్టణంలో షార్ట్ సర్క్యూట్ వల్ల తూర్పాటి ఇసాక్ ఇంట్లోనే బట్టలు నిత్యవసర సరుకులు 50,000 నగదు వెండి కాళీ బూడిద అయ్యాయి

**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామ అమ్మ ఫౌండేషన్ నిరుపేద కుటుంబం రోజువారి కూలీతో జీవనం సాగించే కుటుంబం తోచినంత ఆర్థిక సహాయం అందించండి దాతలు ప్రజలు ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నాం జనగామ పట్టణంలో సంజయ్ నగర్ లో షార్క్ సర్క్యూట్ వల్ల తూర్పాటి ఇసాక్ ఇంట్లో సామాన్లు బట్టలు నిత్యవసర సరుకులు 50వేల నగదు కాళీ పోయినట్లు తెలిపారు ఈ సంఘటన స్థలానికి వెళ్లి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మంతెన మణికుమార్ సందర్భంగా మాట్లాడుతూ షాట్ సర్క్యూట్ వల్ల జరిగిన నష్టాన్ని ప్రజలు దాతలు ఎవరైనా ముందుకు వచ్చి తోచడంత ఆర్థిక సాయం చేయాలని ప్రభుత్వం కూడా కొంత ఆర్థిక సహాయం చేయాలని చిన్నపిల్లలు కూడా ఉన్నారు తినడానికి వారికి తిండి లేదు బట్టలు సరుకులు ఇల్లు ధ్వంసం అవడంతో కుటుంబ సభ్యులు తోచినంత ప్రజలు దాతలు ఆర్థిక సాయం చేయవలసిందిగా జనగామ అమ్మ ఫౌండేషన్ ను కోరడం జరిగిందని తెలిపారు తూర్పుటి ఇసాక్ ఫోన్ నెంబర్ గూగుల్ పే ఫోన్ పే తూర్పాటి ఇసాక్ 9398801420 ఆర్థిక సాయం చేయవలసిందిగా కోరడం జరిగింది వారి కుటుంబ సభ్యులు తూర్పటి ఉప్పలయ్య తూర్పటి మహేందర్ తూర్పాటి రాజమ్మ చిరుపాటి కనకమ్మ తూర్పాటి ప్రభు తదితరులు ఉన్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు ప్రధాన కార్యదర్శి వంగ



భీమ్ రాజ్ పండుగ నరేష్ బింగి నరసింహులు తదితరులు పాల్గొన్నారు

## జాతీయ స్థాయి అథ్లెటిక్స్ లో స్వర్ణపథకం సాధించిన శ్రీతేజ కు సన్మానం



**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** కరకగూడెం మండలంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన తోలెం.వెంకటేశ్వర్లు–మల్లేశ్వరి దంపతుల కుమార్తె శ్రీతేజ డిగ్రీ చదువుతూ, చదువుతో పాటు జాతీయ స్థాయి క్రీడల్లో రాణిస్తుంది. ఇటీవల ఒడిస్సా రాష్టంలోని భువనేశ్వర్ లో జరిగిన జాతీయ స్థాయి అథ్లెటిక్స్ లో సత్తా చాటి స్వర్ణ పథకం సాధించటం జరిగింది. మంగళవారం కరకగూడెం ఆటో యూనియన్ ఆధ్వర్యంలో శ్రీతేజను ఘనంగా సన్మానించారు. మన ప్రాంతానికి చెందిన శ్రీతేజ క్రీడల్లో మరిన్నో పతాకాలు సాధించి, ఉన్నతమైన స్థానానికి ఎదగాలని, మన దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ ప్రెసిడెంట్ కొమరం సాంబశివరావు, వైస్ ప్రెసిడెంట్ నిట్టా సౌందర్య రావు, సెక్రటరీ గుడ్ల రంజిత్ కుమార్, క్యాషియర్ సాధనపెల్లి లక్ష్మినారాయణ, ఆటో యూనియన్ సభ్యులు రావుల వేణు, కాటి సాంబశివరావు, ముత్యాల మధు, నిట్టా వెంకన్న, తోట శివ, బాదె సాగర్, ఓంకార్, శ్రావణ్, కరకగూడెం పంచాయితీ సెక్రెటరీ రామక్రిష్ణ తదితదులు పాల్గోన్నారు.

## కూరగాయల దోపిడీని అరికట్టండి

పాట కొట్టు పేరుతో ప్రజలను దోసుకు తింటున్న వ్యాపారులు

వ్యాపారుల సిండికేట్ దోపిడిపై

చర్యలు తీసుకోవాలి

సామాన్య ప్రజానీకానికి అందు బాటులో ఉండే విధంగా ధరలను చర్యలు చేపట్టాలి

తాహసిల్దార్, మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నె రవి



**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** మున్సిపాలీటీ పరిధిలోని కూరగాయ దుకాణాల వ్యాపారులు అధిక ధరలతో ప్రజలను జలగల దోసుకుంటున్నారని, సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నె రవి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం కూరగాయ దుకాణాలలో వ్యాపారుల దోపిడీని అరికట్టాలని తాహసిల్దార్ అద్దంకి నరేష్, మున్సిపల్ కమిషనర్ ప్రసాదు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ.. మండలంలో కొందరు దుకాణదారులు, కూరగాయల వ్యాపారస్తులు పాట కొట్టు పేరుతో అధికరేట్లకు కూరగాయలను వికరిస్తున్నారని, ప్రజలను అడ్డంగా దోచుకొని ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నారని మండిపడ్డారు. అధికారుల పర్యవేక్షణ లోపంతో దుకాణ దారులు ఇష్ట రాజ్యాంగ అధిక రేట్లతో సామాన్య ప్రజలను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. పండుగ సందర్భాలలో కూరగాయల మార్కెట్ లో అధిక ధరలతో ఇష్టం వచ్చినట్లు రేట్లు పెంచుతూ, ప్రజలను ఆర్థిక దోపిడీ చేస్తున్నారని, సంబంధిత అధికారులు ఈ దోపిడిని అరికట్టడంలో విఫలమయ్యారని విమర్శించారు. తక్షణమే అధికారులు వ్యాపారస్తుల ఆర్థిక దోపిడీని నిలవరించాలని, ధరల నియంత్రణ చట్టం అమలు పరచాలని, వినియోగదారులకు అందుబాటులో ఉండే విధంగా ధరలను ఉంచాలని, డిమాండ్ చేశారు. ప్రతి దుకాణంలో ధరల పట్టికను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## మంచి మనసున్న మహారాజు వైరా రామదాస్ నాయక్ అన్న



**సామాన్యుడు అస్త్రం వైరా :** ఖమ్మం జిల్లా ఏన్కూర్ మండలం రేపల్లెవాడ గ్రామం భగవాన్ నాయక్ తండ నుండి రేపల్లెవాడ గ్రామ సమీపంలోని బిటి రోడ్డు వరకు ఉన్నటువంటి రహదారి సమస్య గురించి గత ప్రభుత్వంలో ఉన్నటువంటి శాసనసభ్యులకు ఎన్ని పర్యాయలు విన్నవించుకున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారు గ్రామానికి వచ్చినప్పుడల్లా నేను చేసి పెడతా అని చెప్పుకుంటూ వారి పదవి కాలాన్ని పూర్తి చేసుకున్నారు కానీ రోడ్డు పని మాత్రం పూర్తి చేయలేక పోయారు ఇప్పుడున్న వైరా శాసనసభ్యులు అయినటువంటి మాలోత్ రామదాస్ నాయక్ అన్న నీ గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కలిసి ఒకే ఒక్కసారి తమ గ్రామ సమస్యలను తెలియపరచగా చెప్పిన మరుక్షణమే నేనున్నాను మీ సమస్య కాదు అది నా సమస్య అని చెప్పి మరి అట్టి పనిని రెండు కోట్ల పది లక్షల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టడం జరిగింది ప్రజా నాయకుడు మా రాందాస్ నాయక్ అని గ్రామ ప్రజలందరూ ఆనందాన్ని వ్యక్తపరచడం తోపాటు గ్రామ ప్రజలందరూ రామదాస్ నాయక్కు రుణపడి ఉంటారు అని గ్రామస్తులందరూ తెలియపరచడం జరిగింది ఈ కార్యక్రమంలో అజ్మీర సురేష్ నాయక్ నిమ్మల నరేందర్ నిమ్మల నాగేశ్వరావు తంబళ్ల సామిల్ శాంతారావు ప్రకాష్ సభస్టిన్ విజయరావు భూక్య బద్దు కిషోర నరేష్ కృష్ణ భువనేశ్వర్ రాజు శర్మ కర్యావుల నరసింహారావు వీరభద్రం నిమ్మల రాము గ్రామ యువకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అజ్ఞానం అనే చీకటిని తొలగించి జ్ఞానమనే దీపాన్ని వెలిగించటమే దీపావళి పండుగ లక్ష్యం

**బౌద్ధమత అభిమాని అంగోత్ మంగీలాల్**

**శ్రీ విద్యాభ్యాస పాఠశాలలో ఘనంగా బౌద్ధ దీపావళి వేడుకలు**



**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** అజ్ఞానం అనే చీకటిని తొలగించి జ్ఞానమనే దీపాన్ని వెలిగించటమే దీపావళి పండుగ లక్ష్యమని మణుగూరుకు చెందిన బౌద్ధమత అభిమాని అంగోత్ మంగీలాల్ అన్నారు. సోమవారం రాత్రి స్థానిక శ్రీ విద్యాభ్యాస పాఠశాలలో మంగీలాల్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన దీపావళి పండుగ వేడుకల సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో భాగంగా బుద్ధుని ప్రతిమకు ఇరువైపులా దీపాలను ఎంతో అందంగా అలంకరించారు విద్యార్థిని విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ బౌద్ధమతంలో దీపావళిని 'ధర్మ దీపావళి' లేదా 'బుద్ధ దీపావళి' అని పిలుస్తారు, ఇది జ్ఞానం, ప్రజ్ఞ మరియు కరుణకు ప్రతీక. బౌద్ధులు దీనిని హిందువులు జరుపుకునే పండుగకు భిన్నమైన కారణాలతో, ముఖ్యంగా కొన్ని ముఖ్యమైన చారిత్రక సంఘటనల జ్ఞాపకార్థం జరుపుకుంటారనీ బౌద్ధ దీపావళి వెనుక ఉన్న ముఖ్య కారణాలు బుద్ధుడు జ్ఞానోదయం పొంది తిరిగి రావడం: గౌతమ బుద్ధుడు జ్ఞానోదయం పొందిన తర్వాత మొదటిసారి తన స్వస్థలమైన కపిలవస్తుకు తిరిగి వచ్చిన రోజును బౌద్ధులు జరుపుకుంటారు. ప్రజలు ఆయనకు ఘనస్వాగతం పలకడానికి దీపాలు వెలిగించి నగరమంతా అలంకరించారు. ఈ సంఘటన కార్తీక అమావాస్య రోజున జరిగింది. అశోకుడు బౌద్ధమతంలోకి మారడం: క్రీ.పూ. 3వ శతాబ్దంలో మౌర్య చక్రవర్తి అశోకుడు బౌద్ధమతంలోకి మారిన రోజును కూడా కొన్ని బౌద్ధ సమాజాలు దీపావళిగా జరుపుకుంటాయి. ఈ పండుగను అశోక్ విజయదశమి అని కూడా పిలుస్తారు. అశోకుడు 84,000 బౌద్ధ స్తూపాలను ప్రారంభించినప్పుడు, వాటిని అసంఖ్యాకమైన దీపాలతో అలంకరించాడని చెబుతారు. జ్ఞానానికి ప్రతీక: బౌద్ధంలో దీపం జ్ఞానానికి (ప్రజ్ఞ) మరియు శీలానికి ప్రతీక. బౌద్ధ సిద్ధాంతాల ప్రకారం, దీపం అజ్ఞానమనే చీకటిని తొలగించి, జ్ఞానమనే వెలుగును ప్రసాదిస్తుంది. అనిత్యత్వ భావన: దీపం వెలుగుతున్నప్పుడు, అది చివరికి ఆరిపోతుంది. ఇది బౌద్ధంలోని అనిత్యత్వ (అశాశ్వత) భావనను గుర్తు చేస్తుంది. దీపం ఆరిపోవడం మనిషి నిర్వాణం (మోక్షం) పొందడానికి పోలుస్తారు. బౌద్ధ దీపావళి వేడుకలు బౌద్ధులు దీపావళిని ప్రధానంగా దీపాలు వెలిగించడం, దేవాలయాలను మరియు బౌద్ధమఠాలను అలంకరించడం, బుద్ధుడికి పూజలు చేయడం ద్వారా జరుపుకుంటారు. ఇది బౌద్ధుల ప్రధాన పండుగ కానప్పటికీ, కొందరు దీనిని తమ సాంప్రదాయాలకు అనుగుణంగా జరుపుకుంటారు. ఇతర మతాలతో పోలిక హిందూ దీపావళి: హిందూ మతంలో దీపావళిని ముఖ్యంగా లక్ష్మీ పూజతో ముడిపెడతారు మరియు చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకుంటారు. నరకాసురుడిని కృష్ణుడు సంహరించిన రోజును కూడా నరక చతుర్దశిగా జరుపుకుంటారు. బౌద్ధ దీపావళి: బౌద్ధమతంలో ఇది జ్ఞానం మరియు కరుణ వంటి బౌద్ధ సిద్ధాంతాలకు సంబంధించినదిగా పరిగణిస్తారు. బౌద్ధ దీపావళి అనేది ఆధ్యాత్మిక చింతన, జ్ఞానం మరియు కరుణ వంటి విలువలను ప్రోత్సహించే ఒక పండుగ. ఇది కేవలం ఒక పండుగగా కాకుండా, బౌద్ధ సిద్ధాంతాలను మన జీవితంలోకి ఆహ్వానించడానికి ఒక అవకాశంగా భావించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో సింగరేణి సేవా సమితి సభ్యులు యస్డి నాసర్ పాషా, మంగీలాల్ కుటుంబ సభ్యులు అనసూర్య, టాటా లాల్, పాఠశాల నిర్వహకులు బి.జగన్మోహన్ రెడ్డి, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టీజేయు ప్రధాన కార్యదర్శి రాజేష్ జన్మదిన వేడుకలు



**సామాన్యుడి అస్త్రం జనగామ :** ఉన్నత విలువలకు ప్రాధాన్యమిస్తూ మునుముందు జర్నలిజంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలి టీజేయు అధ్యక్షుడు భూస రమేష్ యాదవ్ జనగామ జిల్లా కేంద్రంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కప్పర ప్రసాద్ రావు, ప్రధాన కార్యదర్శి బింగి స్వామి, ఆదేశాలతో జిల్లా అధ్యక్షుడు భూస రమేష్ యాదవ్,ఆధ్వర్యంలో టీజేయు ప్రధాన కార్యదర్శి మంచి కట్ల రాజేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ రాజేష్, సమాజంలో ఉన్నత విలువలకు ప్రాధాన్యం ఇస్తూ మునుముందు జర్నలిజంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. కార్యక్రమంలో భాగంగా తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ప్రధాన కార్యదర్శి మంచి కట్ల రాజేష్, మాట్లాడుతూ తనకు జన్మదిన శుభాకాంక్షలు చెప్పిన తన సహచర జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలిపారు మునుముందు జర్నలిస్టుల అభివృద్ధికై పాటుపడతానని మా నినాదానికే జనం కోసమే జర్నలిస్ట్ సమాజంలో జర్నలిజం తరఫున ఉన్నత సేవలు అందించుటకై నేను ఎప్పుడు ముందుంటానని అన్నారు. కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు మంగ శంకర్, ప్రధాన కార్యదర్శి సుప్రీం, తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం రమేష్ యాదవ్, ఉపాధ్యక్షులు సాంబయ్య కోశాధికారి నవీన్ చారి సహాయ కార్యదర్శులు అబ్రోజు అర్జున్ కుమార్, మధు, పరశురాములు, తదితరులు పాల్గొన్నారు.

# హరీష్ రావు పర్యటనలో బీఆర్ఎస్‌లో లుకలుకలు బహిర్గతం స్థానిక సీనియర్ నాయకుల నిర్లక్ష్యం వివాదాస్పదం





**సామాన్యుడి అస్త్రం, శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీష్ రావు పర్యటనతో పార్టీ అంతర్గత విభేదాలు బయటపడ్డట్లు అయ్యాయి. లింగంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఈ పర్యటనలో, స్థానిక సీనియర్ నాయకులకు తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడం తీవ్ర చర్చనీయాంశమైంది. పలువురు సంవత్సరాలుగా పార్టీ కోసం కష్టపడుతున్న నేతలను పక్కనబెట్టి, ఇతర నియోజకవర్గాల నాయకులను ముందుంచడం పై స్థానిక నాయకులు అసహనం వ్యక్తం చేశారు. ముఖ్యంగా గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్, తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన కొమిరిశెట్టి సాయిబాబా ప్రోగ్రామ్ మధ్యలోనే వెళ్లిపోవడం పార్టీ వర్గాల్లో సంచలనం సృష్టించింది. అనుచరుల ఒత్తిడితో, "మనల్ని పట్టించుకోని కార్యక్రమంలో ఉండడం అవసరమా?" అనే ప్రశ్నల నడుమ సాయిబాబా కార్యక్రమం నుంచి వెళ్లిపోయారని సమాచారం. ఈ ఘటనతో స్థానిక నేతలు మరియు కార్యకర్తల మధ్య తీవ్ర చర్చలు సాగుతున్నాయి. హరీష్ రావు అనంతరం సాయిబాబాకు ఫోన్ చేసినప్పటికీ ఆయన స్పందించలేదని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

**సాయిబాబా దారేటు..?**

**అలక వెనుక రాజకీయ లెక్కలేనా..?**

"సాయిబాబా తర్వాత దారేటు ఏమిటి?" ు అనే ప్రశ్న ఇప్పుడు శేరిలింగంపల్లి రాజకీయాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కాలం నుంచి బీఆర్ఎస్‌కు అంకితభావంతో పనిచేసిన సాయిబాబా, పార్టీ పట్ల నిబద్ధతతో పేరుపొందారు. గచ్చిబౌలి ప్రాంతంలో బీఆర్ఎస్ కార్యకలాపాలను సాయిబాబా తానే ముందుండి నడిపారు. అయితే, ఇటీవల రాజకీయ పరిణామాలు, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీతో సమన్వయం లోపం, పార్టీ అగ్రనేతల దృష్టి లోపం వంటి అంశాలు సాయిబాబా అనుచరుల్లో అసంతృప్తిని పెంచుతున్నాయి. కొద్ది రోజుల క్రితం కేటీఆర్ ఆధ్వర్యంలో జరిగిన "శేరిలింగంపల్లి ఆత్మీయ సమ్మేళనం"లో కీలకపాత్ర పోషించిన సాయిబాబా, హరీష్ రావు పర్యటనలో మాత్రం పూర్తిగా పక్కన పడిపోవడం ఆయనకు తీవ్ర ఆవేదన కలిగించినట్లు తెలుస్తోంది. తాజాగా గచ్చిబౌలి కార్యాలయంలో సాయిబాబా తన అనుచరులతో భవిష్యత్ చర్యలపై చర్చించారని సమాచారం. ఈ నేపథ్యంలో ఆయన అసంతృప్తి తాత్కాలికమా..? లేక కొత్త రాజకీయ సమీకరణాలకు సంకేతమా..? అనే ప్రశ్నలు బీఆర్ఎస్ వర్గాల్లో ఉత్పన్నమవుతున్నాయి. బీఆర్ఎస్ అగ్రనేతలు జోక్యం చేసుకుని ఈ వివాదాన్ని చల్లారుస్తారా, లేక సాయిబాబా మరో దారిని ఎంచుకుంటారా అన్నది చూడాల్సి ఉంది.

## నిన్న తలపెట్టిన బీసీ బంద్ విజయవంతంగా పూర్తి అయింది

**దీనికి సహకరించిన అని కుల సంఘాల పెద్దలకు అన్ని పార్టీల నాయకులకు విద్యార్థి సంఘాలకు మరియు పాల్గొన్న ప్రతి పౌరునికి కృతజ్ఞతలు**



**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామ జిల్లాలో నిన్న తలపెట్టిన బీసీ బంద్ విజయవంతంగా పూర్తి అయింది దీనికి సహకరించిన అని కుల సంఘాల పెద్దలకు అన్ని పార్టీల నాయకులకు విద్యార్థి సంఘాలకు మరియు పాల్గొన్న ప్రతి పౌరునికి కృతజ్ఞతలు చెప్పారు తెలంగాణ దళిత సంఘుల ఐ కా స జనగాం జిల్లా అధ్యక్షుడు సనాదికాంత్ కుమార్ ఈరోజు మీడియా సమావేశం ఏర్పాటు చేసి బీసీ బందు విజయవంతం చేసినందుకు గాను కృతజ్ఞతలు చెప్పారు ఇదేవిధంగా పోరాడుతూ బీసీలకు 42% రిజర్వేషన్ వచ్చేంతవరకు ఐక్యంగా పోరాడాలని సూచించారు రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మరియు సెంటర్లో ఉన్న బిజెపి ప్రభుత్వం ఇద్దరు మద్దతు ఇచ్చి బందులో పాల్గొనడం జరిగింది వీరిద్దరు పోరాటం ఎవరిమీద ? కేంద్ర ప్రభుత్వం వెంటనే రాజ్యాంగ సవరణ చేసి బీసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల ఉద్యమాలు ఉధృతంగా చేస్తామని హెచ్చరించారు

## సుమనమ్మకి కన్నీటి వీడ్కోలు..



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** ఫరూఖ్ నగర్ మండల పరిధిలో బూర్గుల గ్రామానికి చెందిన గ్రామ ప్రజా సేవకురాలు మాజీ ఎంపీటీసీ, సర్పంచ్ సుమనమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో నివాళులు అర్పించిన బూర్గుల గ్రామస్థులు..గత వారం రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ లోని వారి నివాసంలో మంగళవారం ఉదయం మృతి చెందారు.. సుమనమ్మ మృతుదేహానికి హైదరాబాద్ వారి నివాసంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొనే నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.సుమనమ్మ కి సర్పంచ్‌గా, ఎంపీటీసీ గా గ్రామానికి పనిచేసిన సమయంలో ఆమె ఆత్మీయతను గుర్తు చేసుకొని గ్రామస్థులు కన్నీటి పర్యంత మయ్యారు.సుమనమ్మకి ని కడసారి చూసేందుకు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని కన్నీటి వీల్కోలు పలికారు

## ఏన్కూర్ ఆఫీస్ సబ్సిడీ యంత్రాల దరఖాస్తుల స్వీకరణ




**సామాన్యుడు అస్త్రం వైరా :** ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద రైతులకు సబ్సిడీతో వివిధ రకాల వ్యవసాయ యంత్రాలు అందించేందుకు ఏన్కూర్ మండలంలోని రైతు వేదిక కేంద్రాల్లో దరఖాస్తుల స్వీకరణ మంగళవారం ప్రారంభమైనదని మండల వ్యవసాయ అధికారి ఏ. నరసింహారావు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ చిన్న, సన్నకారు, ఎస్సీ, ఎస్టీ మరియు మహిళా రైతులకు 50 శాతం, పెద్ద రైతులకు 40 శాతం సబ్సిడీ లభిస్తుందని తెలిపారు. రైతులు తమ ఆధార్ కార్డు, పట్టాదారు పాస్‌బుక్, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు జతచేసి అక్టోబర్ 24వ తేదీలోపు దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. మండలంలోని రైతులందరూ ఈ సదవకాశాన్ని నియోగించుకోవాలని నరసింహారావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు బాలకృష్ణ, భాగ్యలహరి, కమలాకర్, నవ్య, భవ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## భూక్యా ద్వాలి పార్థివదేహానికి నివాళులు అర్పించిన బి ఆర్ స్ నాయకులు

**బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు..**



**సామాన్యుడు అస్త్రం వైరా :** ఏన్కూర్ మండలం శ్రీ రాంపురం గ్రామానికి చెందిన మండలి లింగయ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య బాబులాల్ మాతృమూర్తి భూక్యా ద్వాలి అనారోగ్యంతో మరణించగా సోమవారం రాత్రి స్వర్గస్తులైనారు.. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు శ్రీ రాంపురం గ్రామానికి చేరుకొని భూక్యా ద్వాలి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. అనంతరం ద్వాలి మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు.. ఈ కార్యక్రమంలో వారి వెంట బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు పొన్నం హరికృష్ణ, షేక్ చాంద్ పాషా, భూక్యా ధర్మ, భూక్యా శోభన్, భూక్యా వినోద్ రచ్చబండ వీరభద్రం, మరియు తదితరులు నాయకులు పాల్గొన్నారు

